మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**


నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :13 ఎడిటర్: గొడిశాల సోమయ్య ౹౹శుక్రవారం 07-06-2024 పేజీలు :4 వెల : 2రూ

## తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్..




**నమస్తే హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికల కోడ్ ముగియటంతో.. తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్ వినిపించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి దరఖాస్తు చేస్తున్న వారిలో అర్హులైన వారందరికీ.. ఈరోజు నుంచే లబ్ధి చేకూరనుందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గృహజ్యోతి పథకం కింద సున్నాబిల్లుల జారీకి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ మేరకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి గురువారం ట్వీట్ చేశారు. ఎన్నికల కోడ్ ముగియడంతో తిరిగి ప్రతి ఒక్కరికి సంక్షేమం అంటూ రాసుకొచ్చారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు సున్నా బిల్లులను ప్రభుత్వం జారీ చేస్తుందని.. అర్హులైన అందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమం అందించనుందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఇంటి అవసరాల నిమిత్తం 200 యూనిట్ల వరకు కరెంటు వాడుకునే వారికి గృహజ్యోతి పథకం కింద.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది. ఈ పథకాన్ని రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఫిబ్రవరి 27న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించగా.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, రంగారెడ్డి జిల్లాల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, సార్వత్రిక ఎన్నికల కోడ్ కారణంగా ఈ స్కీం అమల్లోకి రాలేదు. అయితే.. ఈరోజుతో ఎన్నికల కోడ్ ముగియడంతో అర్హులందరికీ నేటి నుంచి సున్నా బిల్లులు జారీ చేయనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.మార్చి 1 నుంచి గృహజ్యోతి ఫ్రీ కరెంట్ పథకంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి అధికారులు జీరో బిల్లులు ఇస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా తొలి విడతలో 39.9 లక్షల మందిని అర్హులుగా ప్రభుత్వం గుర్తించగా.. అందులో 10 లక్షలకు పైగా వినియోగదారులకు 'జీరో' కరెంట్ బిల్లులు జారీ అయ్యాయి.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మా టార్గెట్ సంఖ్య ఇదే: కిషన్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. 2019లో 4 స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ ఈ సారి ఎన్నికల్లో మరో నాలుగు స్థానాలతో కలిపి మొత్తం 8 చోట్ల విజయం సాధించింది. బీజేపీ విజయం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ప్రజలు అధిక స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించారని చెప్పారు. లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయంగా ఉండాలని ప్రజలే భావిస్తున్నారనే విషయం అర్థమవుతోందని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి భవిష్యత్తు ఉందని.. ప్రజలు కట్టబెట్టిన విజయంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము గెలవబోయే స్థానాలపై స్పష్టతనిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో 8, లోక్ సభ ఎన్నికల్లో 8 స్థానాలను గెలిచామని రానున్న శాసనసభ ఎన్నికల్లో 88 ఎమ్మెల్యే స్థానాలు గెలిచి అధికారంలోకి రాబోతున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీజేపీపై ఎంత విష ప్రచారం చేసినా.. ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి బదిలీ కావటం వల్లే తమ పార్టీ గెలిచిందన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్ చేసిన కామెంట్లు నిజమైతే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ సాధించిన అనేక సెట్మెంట్లలో కాంగ్రెస్‌కు మెజారిటీ ఎందుకు తగ్గిందో చెప్పాలన్నారు.

## హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జూన్ 6: హైదరాబాద్‌లోని ఓ ఫార్మసీ షాపులో పనిచేస్తున్న వ్యక్తి గుండెపోటుతో కుప్పకూలాడు. ఈ షాకింగ్ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి సత్యనారాయణ కాలనీలో మే 5 (బుధవారం) చోటుచేసుకుంది. షాపులో మందులు ఇచ్చి, బిల్లింగ్ చేస్తూ కుప్పకూలి మృతి చెందిన దృశ్యాలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకెళ్లే.. హైదరాబాద్‌లోని మేడ్చల్ జిల్లా కీసర గ్రామంలో ఉన్న మెడ్స్ ఫార్మసీలో పని చేస్తున్న మురళి (37) అనే వ్యక్తి కొనుగోలుదారులకు మందులు ఇచ్చాడు. అనంతరం బిల్లింగ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలాడు. గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మరణించాడు. గమనించిన షాపులోని తోటి సిబ్బంది సహాయక చర్యలు చేపట్టేలోపే మురళి ప్రాణాలు వదిలాడు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కాగా గత కొంత కాలంగా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఐదేళ్ల పసివాళ్ల నుంచి పాతిక, ముప్పై యేళ్లలోపు యువత సడెన్ కార్డియాక్ అరెస్ట్‌తో మృతి చెందుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణలో గతేడాది మేడ్చల్‌లో ఓ వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లిన కొద్ది క్షణాల్లోనే గుండెపోటుతో మృతి చెందాడు. సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 18 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థి గుండెపోటుతో క్లాస్ రూంలోనే మరణించాడు.

## 'ఆరోగ్యశ్రీ' అమలుపై కీలక ప్రకటన




**నమస్తే హైదరాబాద్ :** ఆరోగ్యశ్రీ పథకం కింద తెలంగాణలోని పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న విషయం తెలిసిందే. గతంలో వైద్యసాయం పరిమితి రూ. 5 లక్షల వరకు ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచింది. తాజాగా.. పథకం అమలుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. తెల్లరేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 88 లక్షల ఇళ్లకు 1.25 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. సంక్షేమ పథకాలు అసలైన పేదలకు అందేలా చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు.

## ఎంపీల చేరికలు షురూ..



**నమస్తే హైదరాబాద్ :** ముంబై, జూన్ 06: రోజులు గడుస్తున్నా కొద్ది హస్తిన రాజకీయాలు మరింత రక్తికట్టిస్తున్నారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కొద్ది మంది సభ్యులు మాత్రమే తక్కువగా ఉండటంతో.. ఆ సభ్యులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే.. చేరికలను ప్రోత్సహిస్తోంది. తాజాగా మహారాష్ట్ర సంగ్లీ లోక్‌సభ స్వతంత్ర ఎంపీ విశాల్ ప్రకాష్ బాబు పాటిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో ఎంపీ విశాల్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. విశాల్ చేరికతో కాంగ్రెస్ ఎంపీల సంఖ్య 100కు చేరిందిఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. ఇండియా కూటమి మొత్తం కలిపి 232 స్థానాల్లో గెలిచింది. అధికారం చేపట్టాలంటే 272 సీట్లు అవసరం. అయితే, ఆ మేజిక్ ఫిగర్‌కు ఇంకా 40 సీట్లు అవసరం. ఇప్పుడు ఒక ఎంపీ చేరడంతో క్రమంగా కాంగ్రెస్ బలం పెరుగుతోంది. మరికొంత మంది ఎంపీలు కూడా చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్..



**నమస్తే హైదరాబాద్ :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేశారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబుకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే ఏపీ-తెలంగాణ మధ్య ఉన్న విభజన సమస్యలు, అపరిష్కృతం కాని సమస్యలు, ఉద్యోగుల పంపిణీ వంటివి పరిష్కారం చేసుకుందామని కోరారు.కాగా, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించింది. ఆ పార్టీ సొంతంగా 135 సీట్లు దక్కించుకోగా.. జనసేన 21 స్థానాల్లో బీజేపీ 8 చోట్ల విజయం సాధించింది. మొత్తం 164 స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందారు. దీంతో నాలుగోసారి సీఎంగా చంద్రబాబు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈనెల 12న ఆయన ప్రమాణస్వీకారం చేయనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## కోటాలో మరో విద్యార్థి మృతి..

**నమస్తే హైదరాబాద్ :** కోటా, జూన్ 6: కోచింగ్ హబ్ రాజస్థాన్‌లోని కోటాలో మరో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఈ ఏడాది సూసైడ్ చేసుకున్న విద్యార్థుల సంఖ్య 11కు చేరింది.నీట్ యూజీ 2024 ఫలితాలు విడుదలైన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకుంది. రిజల్ట్స్ వచ్చిన మరుసటి రోజు సాయంత్రం యువతి భవనంపై నుంచి దూకి సూసైడ్ చేసుకుని తనువు చాలించింది.

# మూడవసారి దేశ ప్రధానిగా మోడీని ఆదరించినందుకు దేశ ప్రజానీకానికి ధన్యవాదాలు

- ఈనెల 8వ తేదీన ప్రమాణం స్వీకారం చేస్తున్న నరేంద్ర మోడీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు
- భాజపా నాయకులు సంపత్



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయ ముఖచిత్రంలో 1960 తర్వాత, ఒకే పార్టీకి మూడుసార్లు పట్టం కట్టడం ఇదే తొలిసారి ,ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్ చేస్తేనే గప్పాలు కొట్టే గొప్ప నాయకులు ఉన్న ఈ ప్రజాస్వామ్య దేశంలో, జీవితంలో ఏనాడూ ప్రతిపక్ష పార్టీగా ఉండని గొప్ప పాలన దార్శానికుడు నరేంద్ర మోడీ, ఎన్డీఏ భాగస్వామి పక్షాలకు ఇంత అఖండ మెజార్టీ ఇచ్చిన దేశ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు, తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపికి సొంతంగా 8 పార్లమెంట్ స్థానాలు సాధించడం చారిత్రాత్మకమైనది... వారందరికీ హార్దిక శుభాకాంక్షలు.ఒకప్పుడు పట్టణంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీ, నేడు పాలకుర్తి పట్టణం, గ్రామాలలో అశేషమైన ఓటు బ్యాంకును సాధించి రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెమటలు పట్టించింది, దీనంతటికీ ప్రధాన కారణం బూత్ స్థాయిలో జెండా మోసిన కార్యకర్తలు, అన్నం తిన్న, అటుకులు బుక్కిన, అహర్నిశలు కాషాయపు జెండా కోసం, పని చేసిన ప్రతి కార్యకర్త సోదరునికి సోదరికి భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. అంతిమ ఫలితం ఏదైనా ఉండొచ్చు, ఎన్నికల కార్య క్షేత్రంలో మన పోరాటం భవిష్యత్తు విజయానికి బాటలు, ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త 100 ఓటర్లతో సమానమని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిరూపించారు, నాయకులు , కార్యకర్తల శ్రమ త్వరలోనే తీరనున్నది, రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో, బిజెపి సంచలనాత్మక విజయాలు నమోదు చేయబోతుంది . పాలకుర్తి గడ్డ పై కాషాయపు జెండా ఎగిరే రోజు అతి తొందరలోనే ఉంది జైహింద్, భారత్ మాతాకీ జై..అని అన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య...



నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి): వరంగల్ లోక్ సభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా భద్రకాళి అమ్మవారిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అలాగే వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన తోడ్పాటును అందించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు

# ఘనంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు

## పాల్గొన్న బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప,తెలంగాణ సిద్ధు




మేడిపల్లి జూన్ 6(నమస్తే హైదరాబాద్): నిరంతర ప్రజా సేవకుడు బీర్ల ఐయిలయ్య అని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప అన్నారు.ఈ మేరకు గురువారం నాడు యాదగిరి గుట్టలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు పరస్కరించుకోని ఆయన నివాసంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొని పుష్పగుచ్చాలు అందిచి, శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు నియోజకవర్గం నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో బీర్ల ఐయిలయ్య ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మరాటి మత్స్యగిరి, తెలంగాణ సిద్ధు,చిందం రాజు, సాయి కుమార్,తోటకూర క్రాంతి కుమార్,తోటకూర అనిల్,బీదని కుమార్,ఆసర్ల మిథున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామలను కలిసిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు



నమస్తే హైద్రాబాద్, తిరుమలగిరి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా రెండు లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ ,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, మండల కాంగ్రెస్ నాయకులు మీడియా ఇంచార్జ్ కందుకూరు లక్ష్మయ్య కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ తది తరులు

# వెంపటిలో ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 6: తుంగతుర్తి మండలం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంపటి గ్రామంలో వైద్యుల ఆధ్వర్యంలో గురువారం ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ %౩% ఆశా కార్యకర్తలు వారివారి ఏరియా పరిధిలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఆరోగ్య సేవలు గురించి ఆరోగ్యశ్రీ, తదితర వాటి గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఆశా కార్యకర్తల పరిధిలో క్షయ రోగులు, కుష్టురోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్నవారిని గుర్తించి వైద్యశాలకు తీసుకొనిరావాలని తెలిపారు. గర్భిణీలు నెలవారి టీకాలు వేయించుకుంటున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సయ్య, హెచ్ ఈ ఓ లు సముద్రాల సూరి, రవికుమార్, సైదమ్మ, జానకమ్మ, ఖాజాబీ, యాదగిరి, గాజుల సోమయ్య, చారి, నాగరాజు, నవీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి.

## బడిబాట కార్యక్రమానికి పిలుపు




నమస్తే హైద్రాబాద్ (తిరుమలగిరి): వేసవి సెలవుల అనంతరం 2024-2025 విద్యా సంవత్సరంకు గాను గురువారం బడిబాట కార్యక్రమం చేపట్టారు. తిరుమలగిరి మండలంలోని తాటిపాముల,అనంతరం,తొండ,జలాలిపురం గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు విద్యనందిం చేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లను ప్రోత్సహించకుండా ప్రభుత్వ పాఠశాలలకే తమలను పంపించి ప్రభుత్వ పాఠశాలల మనుగడకు దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్వచ్ఛంద సంస్థలు,సమభావన సంఘాలు,యువత,ఆశ వర్కర్లు,అమ్మ ఆదర్శ కమిటీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాసులు,బి రాజు,జానయ్య,సిహెచ్ యాదగిరి,తొండ గ్రామంలో కె అశోక్ రెడ్డి,జి మురళి,జానీ బేగం,తాటిపాములలో ఆర్ శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,ఆసీఫ్ అలీ, బడిబాట ఉపాధ్యాయులు అంగన్వాడీలు,అమ్మ ఆదర్శ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జూన్ 6: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు వీశాయి. భారీ వర్షానికి నగరమంతా అతలాకుతలమైంది. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఎస్‌ఆర్ నగర్, ఈఎస్ఐ, యూసఫ్‌గూడ, బోరబండ, పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, కోఠి, అబిడ్స్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఫిలింనగర్, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో కుండపోత వాన కురిసింది. కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. వర్షం ధాటికి రాహదారులన్నీ నీటమునిగాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ సిబ్బంది రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. భారీ వర్షానికి వాహనదారుల, పాదచారులు ఇబ్బంది పడ్డారు.కాగా తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.శుక్రవారం, శనివారం నగరంలో ఇదే మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం సాయంత్రం కూడా ఇదే మాదిరి వాన విరుచుకు పడింది. వర్షం నీరు రోడ్డపైకి చేరడంతో పలు చోట్ల తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో గంటల తరబడి వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. సూర్యాపేట, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో బుధవారం రాత్రంతా వాన పడింది. ఈ జిల్లాల్లో 170 నుంచి 180 మిల్లీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది.

## ఎంపి సమక్షం లో లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



నమస్తే హైద్రాబాద్, తిరుమలగిరి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి సీనియర్ జర్నలిస్ట్ కందుకూరు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను గురువారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు ,ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ పేరాల వీరేష్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గుడితండలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 6:తుంగతుర్తి మండల పరిధిలోని గుడి తండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాజతండ ప్రధానోపాధ్యాయులు గోసుల వెంకన్న ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,స్వయం సహాయక గ్రూప్ సభ్యులతో, విద్యార్థుల తల్లితల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సమాఖ్య వారితో బడిబాట కార్యాచరణ పై సమావేశం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లకావత్ బిచిలి, అంగన్వాడి టీచర్ గుగులోతు రజిత, గ్రామ సమాఖ్య సహాయకులు గుగులోతు నర్సింగ్ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, స్వయం సహాయక గ్రూపు సభ్యులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్ పుట్టినరోజు వేడుకలు

### నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి రాజ రమేష్ కు శాలువా కప్పి కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోని. మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పులయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు కృష్ణ యాదవ్, గుగులోతు రాజేందర్ నాయక్, దావేర అనిల్ కుమార్, తోటకూరి వెంకన్న, జక్కుల గంగరాజు, పులి పంపుల భాస్కర్, వడపల్లి రవీందర్, బోనగిరి యాక స్వామి, లోడంగి అశోక్, భూక్య రవీందర్, నిమ్మలగణేష్, ఆలకుంట్ల ప్రవీణ్, రెడ్డి రాజుల వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు

# కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ బడులు

### జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము

దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడిబాట కార్యక్రమం దేవరుప్పుల మండల కేంద్రంలోని గురువారం జిల్లా విద్యాశాఖధికారి కే.రాము ర్యాలీలో పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ, ఇందులో భాగంగా బడిడు . బడి మానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించనన్నారు. జూన్ 6 నుంచి 19 వరకు చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో. ఎంపీడీవో లక్ష్మీనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు శారదమ్మ ,సుకుమారి, ఆంజనేయులు ,సదానందం, శివకుమార్ ,ఉమారాణి,



పంచాయతీ కార్యదర్శి వెంకన్న, అంగన్వాడి టీచర్లు, ప్రజా ప్రతినిధులు ,తల్లిదండ్రులు భాగ్యసాములు కావాలని అధికారులు సూచించారు.

## అవిశ్వాసం నెగ్గలేకే కాంగ్రెస్ నాయకులు తప్పుడు కేసులు పెట్టారు

- ప్రజా సమస్యల పరిష్కారానికె అవిశ్వాసం పెట్టాం
- మేజర్ జక్క వెంకట్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తన మద్దతు దారులైన కార్పోరేటర్లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు నెలలుగా




కాంగ్రెస్ నాయకులు మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని చేయని కుట్రలు, డ్రామాలు, అనైతిక చర్యలు మీ అందిరికి తెలుసునని అన్నారు.
దీంతో కార్పోరేషన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం, డవలప్మెంట్ పై చేసే క్రమంలోనే తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు
ఈ క్రమంలో అవిశ్వాస ప్రక్రియను ముగించుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ డవలప్మెంట్ పనులు చేయాలని నా మీద, నేనే బల నిరూపణకు వెళ్లానన్నారు
బలనిరూపణకు వెళ్లే సమయంలో నాపై కలెక్టర్ కు, ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పోరేటర్లు నాతో మద్దుతుగా ఉన్నారనీ తదనంతరం ప్రలోభాలకు లొంగి నాపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు
ఇందులో భాగంగా 2024 మే 6వ తేదీన నా సహచర మెజార్టీ కార్పోరేటర్ల మద్దతుతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారికి అవిశ్వాసం దరఖాస్తు పెట్టుకున్నానని
2024 మే 7వ తేదీన కాంగ్రెస్ గూటికి చేరిన కార్పోరేటర్లు కలెక్టర్ గారికి మమ్మల్ని తప్పుదోవపట్టిస్తూ సంతకాలు పెట్టించుకున్నారు, కాబట్టి మా సంతకాలను పరిగణలోకి తీసుకోవద్దనీ ఓ ఫిర్యాదు చేశారు.
ఈ రెండు దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఈ రెండు దరఖాస్తులను కూడా పరిశీలించి సమగ్ర విచారణ, సంతకాలపై మున్సిపల్ అధికారుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి 2024 జూన్ 5వ తేదీన అవిశ్వాసం పెట్టాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలోనే 2024 జూన్ 5వ తేదీన ఉదయం 11.00 గంటలకు పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు అవిశ్వాసం కోసం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. కానీ జిల్లా కలెక్టర్ గారు అవిశ్వాసం జరుగుతుందనగా... జూన్ 5వ తేదీనాడు ఉదయం 11.50 గంటలకు అవిశ్వాసం నిలుపుదల చేస్తూ ఆర్డర్ జారీ చేశారు.
మేడిపల్లి పోలీసు స్టేషన్ లో మేయర్ పై నమోదైన కేసు నేపథ్యంలో అవిశ్వాసం నిలుపుదల చేస్తున్నట్లు కలెక్టర్ తన ఆర్డర్ లో పేర్కొన్నారు.
ఓ ముగ్గురు కార్పోరేటర్లు ఇచ్చిన తప్పుడు ఫీర్యాదుపై జూన్ 1వ తేదీన కేసు నమోదు అయితే.. కలెక్టర్ జూన్ 5వ తేదీన ఉదయం 11.50 గంటల వరకు ఆర్డర్ జారీ చేశారు. మరి ఈ కేసే కారణం అయితే కలెక్టర్ ఐదు రోజులు గడువు ఎందుకు తీసుకున్నారు ప్రజలు గమనించాలి.
అసలు ఈ కేసుకు, రాజ్యాంగ బద్దంగా ప్రకటించిన అవిశ్వానికి సంబంధం ఏమిటి..?
వాళ్లు అవిశ్వాసం నెగ్గలేకే, వాయిదా వేయించాలనే కుట్రలో భాగంగా ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసు పెట్టారనీ అన్నారు.అలాగే ఈ కేసుపై మేడిపల్లి పోలీసులు ప్రాథమిక విచారణ కూడా జరపలేదు. కానీ ఆ కేసు నిరూపణ, నిర్ధారణ కానప్పుడు కలెక్టర్ గారు ఏ విదంగా ఈ కేసును పరిగణలోకి తీసుకొని అవిశ్వాసంను రద్దు చేశారు.
నాకు మద్దతుగా ఉన్న కార్పోరేటర్లను కిడ్నప్ చేసేందుకు యత్నించారనీ ఈ ఘటనపై ఘట్కేసర్ పోలీసు స్టేషన్ లో నమోదైన కేసు పెండింగ్ లో ఉంది. అలాగే అవిశ్వాసం ఆపాలని హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. కానీ వాళ్లకు కోర్టులోను భంగపాటు తప్పలేదు.
అవిశ్వాసం సభ్యుల ప్రాథమిక హక్కు కాబట్టి ఆ ప్రక్రియను ఆపలేమని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.
అవిశ్వాసం నిర్వహించే జూన్ 5వ తేదీలోపు కాంగ్రెస్ కార్పోరేటర్లు చేసిన ఫిర్యాదును కూడా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు వాళ్లు దాఖలు చేసిన రిట్ పిటీషన్ ను కూడా కోర్టు డిస్పోజ్ చేసింది.
కిడ్నప్ విషయంలోను, హైకోర్టులోను కాంగ్రెస్ నాయకులకు చుక్కెదురైంది. కానీ ఎలాగైన అవిశ్వాసంను అడ్డుకోవాలని చివరి ప్రయత్నంగా పోలీసు స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదు చేయించి అవిశ్వాసంను అడ్డుకున్నారు.
కానీ కలెక్టర్ పై అధికార కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తేవడంతో కలెక్టర్ చట్ట విరుద్దంగా అవిశ్వాసం ఆపాలని ఆర్డర్ జారీ చేశారని తెలిపారు .
బలం ఉంటే కాంగ్రెస్ నాయకులు తమ బలాన్ని అవిశ్వాసంలో నిరూపించుకోవాలని కానీ ఈ నంగనాచి వేశాలు ఎందుకు.? అని అన్నారు
కాంగ్రెస్ నాయకుల ట్రాప్ లో పడి కలెక్టర్ గారు కూడా చట్టవిరుద్దమైన ఆర్డర్ జారీ చేయడం ఎందుకనీ ప్రశ్నించారు ప్రజాస్వామ్యంలో ఇది మంచి పరిణామం కాదన్నారు

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ మాట్లాడుతూ...
కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశ్వాసంలో నెగ్గలేక ఇలాంటి తప్పుడు నిర్ణయాలకు పాల్పడుతున్నారని తెలిపారు గత నాలుగు సంవత్సరాలలో పీర్జాదిగూడను రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ముందుకు తీసుకెల్లి అభివృద్ధి పదంలో నడిపించిన నాయకుడు మేయర్ జక్క వెంకటరెడ్డి అని పేర్కొన్నారు అభివృద్ధిని ఆపే ప్రయత్నం చేయొద్దు అన్నారు వీలైతే అభివృద్ధికి తోడ్పడండి ఈరోజు నుండి మాకు గానీ మా కార్యకర్తలకు గానీ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తీవ్రమైన పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు మేం పెద్దన్న పాత్ర పోషిస్తున్నామన్నారు ఇప్పటివరకు మీరు మేము కలిసి ఉన్నామని అన్నారు మీరు దాడులకు పాల్పడితే మేము కూడా ఎలాంటి దాడుల కైనా సిద్ధమన్నారు మాకు మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యం కాదు ప్రజా సమస్యలే ముఖ్యమని రేపటినుండి ప్రజా సమస్యలపై ప్రాణ త్యాగానికైనా సిద్ధమన్నారు మీ తాటాకు చప్పులకు మేం భయపడమని తెలిపారు ఈ ఎనిమిది నెలలు మేయర్ గా జక్క వెంకట్ రెడ్డి ఉంటారనీ రాబోయే కాలంలో కూడా మేయర్ గా జక్కా వెంకటరెడ్డిని గెలిపించుకుంటామన్నారు మేమంతా మేయర్ వింటే ఉంటామన్నారు

# సినిమా



## తండ్రితో కలిసి మోదీని కలిసిన అకీరా..



దాదాపు పదేళ్ల పోరాటం తర్వాత అఖండ విజయంతో పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికలలో కూటమి భారీ మెజారిటీతో గెలవడంలో కీలకపాత్ర పోషించారు పవన్. దీంతో మెగా అభిమానులు, జనసేన కార్యకర్తలు రెండు రోజులుగా సంబరాలు చేసుకుంటున్నారు. అటు ఎమ్మెల్యేగా పవన్ గెలిచినప్పటి నుంచి తండ్రితోపాటే ఉంటున్నారు పవన్ తనయుడు అకీరా నందన్. ఎన్నికల ఫలితాల రోజు పవన్ ఇంట్లో కనిపించిన అకీరా.. ఆ తర్వాత నాన్నతోపాటు తేదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును కలిశాడు. పవన్ ఎక్కడికి వెళ్లినా వెన్నంటే అకీరాను తీసుకెళ్తున్నాడు. ఇక గురువారం సాయంత్రం ప్రధాని మోదీని కుటుంబసమేతంగా కలిశాడు పవన్ కళ్యాణ్. భార్య అన్నా లెజేనోవా, కొడుకు అకీరాతో కలిసి ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి హాజరయ్యారు.కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశాడు. పవన్ పరిచయం చేస్తుండగా.. అకీరా ప్రధాని మోదీకి చేతులు జోడించి నమస్కరిస్తున్నాడు. అదే సమయంలో అకీరా భుజం పై చేయి వేసి పవన్ తో మాట్లాడుతున్నాడు మోదీ. ఇందుకు సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మెగా అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక అకీరా మోదీని కలవడంపై రేణూ దేశాయ్ ఎమోషనల్ పోస్ట్ చేశారు. తనకు ఎంతో ఆనందంగా ఉందని.. చెప్పడానికి మాటలు రావడం లేదని అన్నారు.నేను ఎప్పటినుంచో బీజేపీ వ్యక్తిని. ఈరోజు నా కొడుకు అకీరాను పీఎం నరేంద్రమోదీ గారి పక్కన చూడడం ఎంతో ఆనందంగా, ఎమోషనల్ గా ఉంది. దీనిపై నాకు చాలా రాయాలని ఉంది. కానీ మాటలు రావట్లేదు. నేను చాలా ఎమోషనల్ అవుతున్నాను. మోడీని కలిసాక అకీరా నాకు కాల్ చేశాడు. మోడీ గారు చాలా స్ట్రాంగ్ పర్సన్. ఆయన చుట్టూ ఒక పాజిటివ్ వైబ్ ఉందని చెప్పాడు" అంటూ పవన్, అకీరా మోడీని కలిసిన ఫోటోస్ కలిపి ఓ వీడియో షేర్ చేసింది రేణూ దేశాయ్. ప్రస్తుతం ఈ వీడియో వైరలవుతుంది.

## భోజనం తర్వాత కప్పు లవంగం టీ తాగితే ఏం జరుగుతుందో తెలుసా?



భారతీయ వంటకాల్లో వినియోగించే మసాలా దినుసుల్లో లవంగం ఒకటి. లవంగాలు వంట రుచిని పెంచడమేకాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. అందుకే ప్రతి వంటగదిలో ఇవి తప్పనిసరిగా ఉంటాయి. ఈ లవంగాన్ని తీసుకుంటే వంటలో రుచి పెరగడమే కాకుండా శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. వీటిని ఆహారంలో తీసుకుంటే అలసట, నిద్రలేమి, నోటి దుర్వాసన నుంచి బయటపడేందుకు ఉపయోగపడతాయి. ఆయుర్వేదం ప్రకారం లవంగాలు తినడం వల్ల ఎంజైమ్ స్రావాన్ని పెంచుతుంది. అంతేకాదు లవంగాల వల్ల కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నివారణకు ప్రతిరోజూ 2 లవంగాలు తీసుకోవాలని చెబుతున్నారు. లవంగం జీర్ణక్రియకు ఉత్తమ ఔషధం.జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు రెండు లవంగాలు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. లవంగాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్‌తోపాటు ఇతర అనేక పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగకరంగా ఉంటాయి. లవంగాలలో విటమిన్-బి1, విటమిన్-సి, బీటా కెరోటిన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అలాగే వీటిల్లోని విటమిన్-కె, ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ వంటి పోషకాలు శరీరాన్ని ఫిట్‌గా ఉంచేందుకు సహాయపడతాయి.చాలా మందికి లవంగాలు ఏ సమయంలో తీసుకుంటే మంచిదో తెలియదు. లవంగాలను ప్రతిరోజూ రాత్రి నిద్రించే ముందు తీసుకోవాలి. వేడినీళ్లతో రెండు లవంగాలు, చిటికెడు పసుపు వేసి బాగా మరిగించి తీసుకుంటే రకరకాల శారీరక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ప్రతి రోజూ భోజనం తర్వాత ఈ టీ తాగితే.. జీర్ణక్రియకు సంబంధించిన అనేక సమస్యలు, వ్యాధులు నయమయ్యే అవకాశం ఉంది.

## మధుమేహం ఉన్నవారికి ఉసిరికాయ మంచిదేనా?



భారతదేశంలో మధుమేహం పెరుగుతోంది. చిన్న వయసులోనే మధుమేహం బారిన పడుతున్నారు. భారతదేశం ఇప్పుడు మధుమేహ రాజధానిగా మారింది. వ్యక్తి శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించదు. లేదా అవసరమైన దానికంటే తక్కువగా విడుదలవుతుంది. దీని కారణంగా, రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. దీనినే మధుమేహం అంటారు. మధుమేహంలో ఆమ్లా ముఖ్యమైనది. ఉసిరికాయ పోషకాలు అధికంగా ఉండే పండు. ఇందులో విటమిన్ సి, ఫైబర్, ఫోలేట్, ఫాస్పరస్, పిండి పదార్థాలు, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.ఉసిరి మన శరీరానికి అనేక రకాల పోషకాలను అందిస్తుంది. అందుకే మనం ఆరోగ్యంగా ఉంటాము. ఉసిరికాయ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి చాలా సహాయపడుతుంది. దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి.ఉసిరి పొడి: మీరు ఎండబెట్టడం ద్వారా ఉసిరి పొడిని తయారు చేసుకోవచ్చు. లేదా మార్కెట్‌లో కూడా దొరుకుతుంది. మీరు ఈ పొడిని స్మూతీస్, పెరుగు లేదా గంజితో కలిపి తినవచ్చు. ఉసిరికాయ దాని పోషక గుణాలలో ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఉసిరి రసం: ఉసిరికాయను మెత్తగా నూరి దాని రసాన్ని తీసి అందులో కాస్త నల్ల ఉప్పు కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తింటే మేలు జరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

ఉసిరికాయ పచ్చడి: ఉసిరికాయను తేలికగా ఆవిరి చేసి, మిరపకాయలు, పసుపు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, గరంమసాలా వంటి మసాలా దినుసులతో మ్యారినేట్ చేసి, రుచికి ఉప్పు వేసి బాగా కలపండి. ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

ఉసిరి చట్నీ: ఉడకబెట్టిన ఉసిరిలో పచ్చిమిర్చి, వెల్లుల్లి, అల్లం, పుదీనా ఆకులు, రుచికి సరిపడా ఉప్పు వేసి గ్రైండ్ చేసి చట్నీ తయారు చేసుకోవాలి. మీరు రోజులో ఎప్పుడైనా మీ భోజనంతో పాటు హాయిగా తినవచ్చు. ఇది జీర్ణక్రియకు కూడా చాలా మేలు చేస్తుంది.ఉసిరికాయ సలాడ్: క్యారెట్, బీట్‌రూట్, దోసకాయ, ముల్లంగి, అల్లం, కొన్ని ఆకు కూరలతో తురిమిన ఉసిరికాయను కలపడం ద్వారా సలాడ్ సిద్ధం చేయండి. ఇది ఆహారం రుచిని పెంచుతుంది.

## టీమిండియా క్రికెటర్ల గొప్ప మనసు.




టీ20 ప్రపంచకప్ 2024: టీ20 ప్రపంచకప్‌లో తమ తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి ఐర్లాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తదనుగుణంగా తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 16 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌటైంది. ఈ సులభమైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా తరుపున రోహిత్ శర్మ 52 పరుగులు చేయగా, రిషబ్ పంత్ 36 పరుగులు చేశాడు. దీంతో 12.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 97 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో భారత జట్టు ఘన విజయం సాధించింది. కాగా గతంలో లాగే ఈ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వేడుకలో అత్యుత్తమ ఫీల్డర్‌కు ప్రత్యేక బహుమతి బహూకరించారు. ఐర్లాండ్‌పై అద్భుత ప్రదర్శన చేసిన మహమ్మద్ సిరాజ్ ఫీల్డర్ ఆఫ్ మ్యాచ్ పతకాన్ని గెలుచుకున్నాడు.ఈ మ్యాచ్‌లో వేగంగా 26 పరుగులు చేసిన డెలానీని రనౌట్ చేయడంలో మహ్మద్ సిరాజ్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. దీంతో ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ సిరాజ్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అయితే ఈ అవార్డును అందజేయడానికి ఓ ప్రత్యేక అతిథి వచ్చారు. ఈ మ్యాచ్ జాతీయ గీతం సమయంలో కనిపించిన పంజాబీ బుడ్డోడిని టీమిండియా ఫీల్డింగ్ కోచ్ డ్రెస్సింగ్ రూమ్‌కి ఆహ్వానించాడు. అలా భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో వచ్చేసిన సుభేక్ అనే చిన్న అభిమాని చేతుల మీదుగా మహ్మద్ సిరాజ్‌కు అత్యుత్తమ ఫీల్డర్ పతకాన్ని అందించారు. ఇప్పుడు ఈ డ్రెస్సింగ్ రూమ్ వేడుక వీడియోను %దీజజ×% తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనిని చూసిన టీమిండియా అభిమానులు, నెటిజన్లు భారత క్రికెటర్లపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.భారత జట్టు తన తదుపరి మ్యాచ్‌ను జూన్ 9న ఆడనుంది. న్యూయార్క్‌లోని నసావు స్టేడియం వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమిండియా తలపడనుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..